మంగళవారం TUESDAY 14.11.2023 సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 159 ‖ వెల (Price) రూ.6.50

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పేజీలు: 14+4+16/
Pages: 14+4+16/12

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

# నమస్తే తెలంగాణ

• నర్సంపేట నగారా






## 10 హెచ్‌పీ మోటర్లు ఎవరిస్తరు?

కాంగ్రెసోళ్లు వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అంటున్నరు.. దాంతోనే పొలం పారుతదా?

రైతుల వద్ద ఉండేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే!.. 10 హెచ్‌పీ మోటర్లంటే కొంపలు ముంచే యవ్వారమే

30 లక్షల కనెక్షన్లకు ఇప్పుడు మోటర్లు కొనాల్నా? రేవంత్ అహంకారానికి హద్దుల్లేవు : సీఎం కేసీఆర్

### 3 గంటల కరెంటట..10హెచ్‌పీ మోటర్లట!

“ 24 గంటల కరెంటు అవసరం లేదు.. 3 గంటలు చాలని కాంగ్రెసోళ్లు అంటున్నరు. పైగా రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాల్నట. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటలల్ల పొలం పారుతదని అంటున్నరు. మరి 10 హెచ్‌పీ మోటర్లు ఎవరు కొనిస్తరు? వీని అయ్య కొనిస్తడా? అసలు రైతుల దగ్గర 10 హెచ్‌పీ మోటర్లు ఉంటయా? రైతులు వాడేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే. రాష్ట్రంలో 30 లక్షల కనెక్షన్లున్నయి. మరి 30 లక్షల 10 హెచ్‌పీ మోటర్లు కొనాల్నా? ఇది కొంపలు ముంచే యవ్వారం కాదా? మూడు గంటలల్ల పొలం పారుతదా? –సీఎం కేసీఆర్

# జయ గులాబీ.. జన సునామీ

బీఆర్‌ఎస్ ప్రజాఆశీర్వాద సభలకు అన్నిచోట్లా ఎగిసిపడుతున్న జనకెరటం

మిద్దెలు, చెట్లు ఎక్కి మరీ జననేత సందేశం కోసం ఆతృతగా ఎదురుచూపు

సీఎం కేసీఆర్ ప్రసంగంతో భావోద్వేగం.. ప్రతి మాటకూ ప్రజల హర్షధ్వానం

పినపాక, భద్రాచలం, నర్సంపేట సభల్లో ప్రతిధ్వనించిన రాష్ట్రం గుండెచప్పుడు › 2

బీఆర్‌ఎస్ సభ అంటే.. ప్రజలు పోటెత్తుతారు. జనసునామీతో హోరుగాలి కూడా గులాబీమయమైపోతుంది. ప్రచండ రుద్రనర్తనను తలపించేలా కేసీఆర్ తన మాటలతో నిప్పులు చిమ్ముతారు. ఒక్కొక్క మాట ఓ తూటాలా దూసుకెళ్తుంటే జనం ఆలోచనలోపడతారు. ఆనందపడతారు. చప్పట్లు కొడుతూ మద్దతు తెలుపుతారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ప్రజాఆశీర్వాద ఎన్నికల ప్రచార సభల్లో ప్రతిరోజూ ఇదే దృశ్యం ఆవిష్కృతమవుతున్నది. రోజుకు మూడు, నాలుగు బహిరంగ సభలు జరిగినా.. అలుపెరగకుండా కేసీఆర్ రణగర్జన చేస్తూనే ఉన్నారు. ఆదివాసీ ప్రాంతమైనా, కోల్‌బెల్ట్ ఏరియా అయినా.. పల్లె, పట్నం ఎక్కడైనా.. కేసీఆర్ సభ అంటే జనకెరటం ఎగిసిపడుతున్నది. ప్రియనేత మాట కోసం ఎన్నిగంటలైనా ఎదురుచూస్తున్నది. మంగళవారం పినపాక, భద్రాచలం, నర్సంపేటల్లో జరిగిన బీఆర్‌ఎస్ ప్రచార సభల్లో జన ప్రభంజనం కనిపించింది. గులాబీ గెలుపునకు సంకేతంలా అగుపించింది.. ఇది ప్రజాచేతన!.. ప్రగతికి దీవెన!